# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 27-10-2023

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-10-27 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2023-10-28 | 2023-10-29 | 2023-10-30 | 2023-10-31 | 2023-11-01 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 3.0 | 6.0 | 2.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.5 | 33.3 | 33.7 | 33.1 | 32.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.2 | 21.4 | 21.0 | 20.8 | 21.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 80 | 77 | 74 | 76 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 54 | 56 | 53 | 48 | 50 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 5 | 7 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 90 | 40 | 50 | 60 | 40 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 1 | 4 | 7 | 4 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగలో కాండం కుళ్ళు ఆశించవచ్చు. నివారణగా కార్బండిజెం 1 గ్రా. (లేక) హెక్సాకొనజోల్ 2 మి.లీ. / లీ. నీటికి. చొ.న కలిపి కాండం తడిచేల పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

కంది పంట మొగ్గ దశలో వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి/లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోత చేపడుతున్న రైతులు పొడి వాతావరణం ఉన్న రోజుల్లో కోత చేపట్టి కాయలను బాగా ఆరబెట్టి గింజలో తేమ శాతం 8-9 ఉండేలా చూసి ప్లాస్టిక్ గోతాలలో నిల్వ చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వరి నారు పోసుకునే రైతులు చలి ఎక్కువగా వున్న ప్రదేశాలలో అగ్గి తెగులును తట్టుకొనే NLR-34449, NLR-33541 వంటి రకాలను ఎన్నుకొని తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • ప్రస్తుత వాతావరణంలో |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | నారు మడిలో కాండం తొలుచు పురుగు కూడా ఆశించి నష్టపరిచెందుకు అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా వుండి కార్బోఫ్యురాన్ 3జి గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి. |
| కంది | • ముందుగా వేసిన స్వల్పకాలిక మరియు స్థానిక కంది రకాలలో పంట మొగ్గ దశ చేరే అవకాశం వుంది. ఈ పరిస్థితులలో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జాలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • ప్రస్తుతం కూరగాయ పంటలలో ఆకు తినే పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |